రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 280 గురువారం 23-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ



### -జూబ్లీహిల్స్ ఎన్నికపై చర్చ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇదే ఫలితాన్ని కోరుకుంటున్నారని నిరూపించాలని భారత రాష్ట్ర సమితి భావిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో సమావేశం అయ్యారు. కేసీఆర్ పిలుపుతో కేటీఆర్, హరీష్ రావు ఎర్రవల్లి ఫాం హౌస్ కు వెళ్లి భేటీ అయ్యారు. జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్ లో రోడ్ షో లు, ప్రచార వ్యూహం పై డిస్కషన్ చేసినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలు, వాటిని తమకు అనుకూల ప్రచారంతో దూసుకెళ్లాలని బీఆర్ఎస్ అగ్రనేతలు చర్చించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల

మిగతా 2లో

## ఇకపై సమ్మెలు బంద్




### -జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశాలు

హైదరాబాద్ తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థలు జెన్‌కో, టాన్స్‌కోలో రానున్న ఆరు నెలలపాటు సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌కోకు చెందిన మూడు డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో, జెన్కోలోని ఉద్యోగులు ఎలాంటి సమ్మెకు దిగకూడదని ఆదేశాలు ఇచ్చింది. ఈ ఉత్తర్వులు నవంబర్ 10 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. విద్యుత్ సరఫరా అనేది అత్యవసర సేవ కాబట్టి సమ్మెల వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మే 10 నుంచి నవంబర్ 9

మిగతా 2లో

## ఆదివాసీ ల పక్షాన సుప్రీం కోర్టు లో న్యాయతీర్పుకు

# సమయం ఆసన్నం అయ్యింది

- ఈ నెల 26న మానుకోట జిల్లా కేంద్రం లో తలపెట్టిన మార్చి పాస్ట్ కు వేలాదిగా తరలివచ్చి కేంద్ర రాష్ట ప్రభుత్వాలకు మన ఉద్యమఉద్రితిని తెలియ జేయకుంటే ఆదివాసీ చరిత్ర, భవిష్యత్తు తరాలుకు అన్యాయం చేసిన వాళ్ళుగా చరిత్ర క్షమించదు..
- త్వరపడి మనం ఆదివాసి సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ఒక్కతాటి పైకి తేవడం కోసమే భద్రాచలం ధర్మయుద్ధసభ ఏర్పాటుచేసాం -సభ సుమారు లక్ష మందితో సక్సెస్ అయ్యింది
- ఇదే ఆదును ఆలస్యంచెయ్యొద్దు!రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వార్థాలు, స్వప్రయోజనాలకు తావులేదు ఉన్నది ఒక్కటే జాతి ఆస్తిత్వం సంక్షేమం 5వ షెడ్యూల్ లో వలస లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించడమే
- 2017 లో హైదరాబాదులోని సరూర్ నగర్ సభలో ఆదిలాబాద్ ఆదివాసీల ఉద్యమ నిబద్ధతతే నాలో జ్ఞానోదయం కలిగించింది, ఫలితంగా 9 తెగల సమన్వయకర్తగా 5 ఐదు రాష్ట్రాలను ఐక్యతకు నడుం కట్టాను
- ఆదివాసీల్లో రాజకీయ నాయకులు సంఘాలు ఎన్నైనా ఉండని, ఆదివాసి కోయత్తూర్ ధార్మిక సంస్కృతి పునరుద్ధరణ వేదికగా 9 తెగలను ఐక్యం చేసి లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించడానికి నడుం కట్టాను
- రచ్చకోట జాలిష్ రావ్ పంద్రం మహరాజ్ దీవెనలు నన్ను ముందుకు నడిపుస్తున్నాయి, ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను
- ఆదివాసి జాక్ చైర్మన్, ఆదివాసి 9 తెగల

లంబాడాలపై సుప్రీంకోర్టులో న్యాయం తీర్పుకు సమయం ఆసన్నమైందని,త్వరపడి ఆదివాసీల సభలు సమావేశాలు, జరిపి ఆదివాసీల ఉద్యమ భాలాన్ని తెలియజేయడానికి భద్రాచలంలో ధర్మ యుద్ధ సభకు పిలుపు నిచ్చామన్నారు. సుమారు లక్ష మంది ఆదివాసులతో జయప్రదం చేసి కేంద్ర రాష్ట ప్రభుత్వాలకు తెలియ జేశామని అన్నారు. అంతటితో ఆగకుండా 9 తెగలను కనెక్ట్ చేయడం కోసం నిర్విరామంగా ఆదిలాబాద్ చేరుకున్నానని యాపలగడ్డ దండారి ఉత్సవాల్లో పాల్గొని ఐక్యకార్యాచరణ భవిష్యత్తు కార్యక్రమాలను తెలియజేస్తున్నానని అన్నారు, మన 5వ షెడ్యూల్ భూభాగం లో లంబాడాలు అటెండర్ ఆయా, నర్స్, ఉద్యోగాలు కూడా వదల కుండా ఎస్పీ కలెక్టర్ స్థాయి ఉద్యోగాల్లో ఆదివాసీలు కంటికి కనిపించకుండా మన బ్రతుకులు ప్రశ్నర్థకం అవుతున్నాయని అన్నారు, మన ఆదివాసీ యోధులు చరిత్రలు కనుమరుగు చేస్తున్నారని అన్నారు. మనవి కాని వలస అధ్యాత్మికి సంబంధించిన సంకీమాత అలాంటి దేవుళ్లను మనపై రుద్దుతూన్నారని అన్నారు. చివరి అంతిమయుద్ధంగా ఆదివాసి ధర్మ యుద్ధ ప్రకటన చేశామని. మన పక్షాన సుప్రీంకోర్టు తీర్పు కు సమయం ఆసన్నమైందని అన్నారు.. ఇప్పుడు మనం ఉద్యమించకుంటే ఆదివాసి చరిత్ర మనని క్షమించదని అన్నారు.. ఈనెల 26న మానుకోటలో జరిగే మార్చి ఫాస్ట్ కు అశేషంగా ఆదిలాబాద్ ఆదివాసి శ్రేణులు తరలి రావాలని అన్నారు ఆదిలాబాద్ ఆదివాసీలతో ఉద్యమ నిబద్ధతే నాలో జ్ఞానోదయాన్ని కలగజేసిందని, అదే స్ఫూర్తి తో భద్రాద్రి ఉమ్మడి జిల్లా ఆదివాసీలను ప్రభావితం చేసి ఐక్యతకు నాంది పలికాను అని ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త 9 తెగల సమన్వయకర్త, ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఏపలగడ్డ దండారి ఉత్సవాల్లో చుంచు రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...





## శబరిమల స్వామిని దర్శించుకున్న ద్రౌపది ముర్ము

### -కేరళ పర్యటనలో రాష్ట్రపతి ముర్ముకు ప్రమాదం

శబరిమల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేరళలోని ప్రముఖ శబరిమల ఆలయాన్ని దర్శించుకున్నారు. బుధవారం (అక్టోబర్ 22) ఉదయం 11:50 గంటలకు సన్నిధానంలో అయ్యప్ప స్వామికి రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు చేశారు. 1970లలో డాలీలో మాజీ రాష్ట్రపతి వి.వి. గిరి శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆయన తరువాత శబరిమల ఈ మందిరాన్ని సందర్శించిన రెండవ భారత రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. పతనంతిట్టలోని ప్రమద స్టేడియంలో ఉదయం ల్యాండింగ్ సమయంలో హెలిప్యాడ్ కుంగిపోయింది. అయితే, హెలికాప్టర్ ల్యాండ్ అయిన సమయంలో దాని టైర్లు ఒకవైపు బురదలో పూర్తిగా దిగబడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో హెలికాప్టర్‌ను అతి కష్టం మీద బురద నుంచి బయటకు నెట్టి సురక్షిత ప్రదేశానికి చేర్చారు. అదృష్టవశాత్తూ రాష్ట్రపతి ముర్ముకు ఏం కాలేదని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక కాన్వాయ్‌లో పంబకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పంపా నదిలో పాదాలు కడుక్కుని, గణపతి మందిరంతో పాటు అక్కడి దేవాలయాలను సందర్శించారు.



## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

-తెరపైకి మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు

-సునీత నామినేషన్ తిరస్కరిచాలని ఫిర్యాదు

## ఆమరణదీక్షకు సిద్ధమైన వైఎస్ షర్మిల

### చంద్రబాబుకు అల్టిమేటం



2లో

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

### -పలు ప్రాంతాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్



2లో

## తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

### -అవినీతి ఆరోపణలే కారణం



2లో

## హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

### గోరక్షక్‌పై ఇబ్రహీం అనే వ్యక్తి కాల్పులు



# ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే

బీ, విద్యుత్, పోలీస్ మంత్రిత్వ శాఖతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో వెంటనే ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి 10 రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాల్సి ఉంటుందని అన్నారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. నిర్మాణాలపై 24 గంటల పాటు పర్యవేక్షించేలా ఆ అధికారికి పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాల్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వీ శేషాద్రి, శ్రీనివాస్ రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, పోలీస్ డైరెక్టర్ జనరల్ బీ శివధర్ రెడ్డి, సీనియర్ అధికారులు వికాస్ రాజ్, క్రిస్టియానా చొంగ్తు, ఇలంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఇందులో పాల్గొన్నారు.

# ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు

అమరావతి ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరఫున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు.
అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు.
శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ

అంశంపై ఎలా ముందుకెళ్లాలని సైతం కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ చర్చించే అవకాశం లేకపోలేదు. నేడు ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే జూబ్లీ హిల్స్ ఇన్చార్జ్ లతో కేసీఆర్ మీటింగ్ ఉంది. జూబ్లీహిల్స్ ప్రచార వ్యూహాలపై బీఆర్ఎస్ ఇన్చార్జిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

**బీఆర్ఎస్ పార్టీ ప్లాన్ బి..**

ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నెగ్గి, సిట్టింగ్ సీటు కాపాడుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ ప్లాన్ బీ తో రెడీగా ఉంది. మాగంటి సునీతతో పాటు దివంగత నేత పీజేఆర్ తనయుడు పి. విష్ణువర్ధన్ రెడ్డితో సైతం నామినేషన్ వేయించింది. ఒకవేళ సునీత దాఖలు చేసిన నామినేషన్లు రిజెక్ట్ అయితే విష్ణువర్ధన్ రెడ్డిని తమ అభ్యర్థిగా గెలిపించుకోవాలని సైతం ప్లాన్ చేశారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవంతో పాటు తండ్రి పీజేఆర్ నియోజకవర్గానికి చేసిన పనులను వివరించనున్నారు.అమరావతి (ప్రశ్న న్యూస్) ఆస్ట్రేలియా – ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు ఏపీ ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలన్నారు.ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా, భారత్ దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖ చెక్‌పోస్టుల విషయంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేయాలని రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం అక్టోబర్ 22న ఆదేశాలు వెలువడ్డాయి. గత ఆదివారం ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులు చెక్‌పోస్టులపై నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీగా అవినీతి బయటపడింది.

**తక్షణం ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులను రద్దు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు**

ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపా లను నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని చెక్‌పోస్టులను మూసివేయడంతో పాటు, అక్కడి సిబ్బందిని ఇతర చోట్ల వినియోగించుకోవాలి. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు (డీటీసీలు), జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు (డీటీవోలు) తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వెంటనే మూసివేత నివేదికలను పంపాలని ఆదేశాలు**

చెక్‌పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బ్యారికేడ్లు, సిగ్నేజ్‌లను వెంటనే తొలగించాలి. ఇకపై అక్కడ ఎవరూ ఉండరాదు, సిబ్బందిని ఇతర శాఖలకు తరలించాలి. వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలి. చెక్‌పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను సమీప డీటీవో కార్యాలయాలకు తరలించాలి. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలి. మూసివేత ప్రక్రియపై సమగ్ర నివేదికను బుధవారం సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి..అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశిచిది.

**పెద్ద ఎత్తున అవినీతి కేంద్రాలుగా మారిన ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులు**

ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం అవినీతి ఆరోపణలు. గత ఆదివారం సంగారెడ్డి, కామారెడ్డి, కొమరం భీం, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లోని చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా అక్రమ వసూళ్లు, అవినీతి బయటపడ్డాయి. ఇంతకుముందు ఆగస్టు 28న ప్రభుత్వం చెక్‌పోస్టులను ఎత్తివేస్తూ జీవో జారీ చేసినప్పటికీ, కొన్ని చోట్ల అవి ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ దాడులు రుజువు చేశాయి. ఇంతకుముందు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ సూచనల మేరకు జీఎస్టీ అమలు తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని ప్రభుత్వం గుర్తించింది

**ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే ఎత్తివేత**

ఈ మూసివేతతో రాష్ట్రంలోని 14 బార్డర్ చెక్‌పోస్టులు పూర్తిగా తొలగిస్తారు. తాత్కాలిక పర్మిట్లు, ట్యాక్స్ చెల్లింపులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. వాహన్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేసి, స్వచ్ఛంద ట్యాక్స్ చెల్లింపులు, పర్మిట్ జారీలను సులభతరం చేస్తారు. బార్డర్ జిల్లాల్లో 6 నెలల పాటు మొబైల్ స్క్వాడ్లు నడుపుతారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలతో ఈ–ఎన్‌ఫోర్స్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేస్తారు.

# హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

హైదరాబాద్ శివారు ప్రాంతంలో కాల్పుల ఘటన కలకలం రేపింది. మేడ్చల్ జిల్లా, పోచారం పరిధిలో ఒక వ్యక్తిపై గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో సోను సింగ్ (ప్రశాంత్ సింగ్) అనే వ్యక్తి గాయపడగా, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రశాంత్ సింగ్ అని పోలీసులు గుర్తించారు. అతని గోరక్షక్‌గా తెలుస్తోంది. ఇబ్రహీం అనే వ్యక్తితో ప్రశాంత్ సింగ్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న షార్ట్ గన్‌తో ప్రశాంత్‌పై కాల్పులు జరిపినట్లు సమాచారం. ప్రశాంత్ గాయపడటంతో చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాల్పులు జరిపిన అనంతరం ఇబ్రహీం పరారీలో ఉన్నాడు. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా హైదరాబాద్ నగరంలో ఇటీవల నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వైపు డ్రగ్స్ దందా సాగుతుండగా హత్యలు సైతం పెరిగిపోయాయి. గతంలో దోపిడీ దొంగలు గన్లతో బెదిరించి చందానగర్లో ఓ బంగారం దుకాణంలో చోరీ చేశారు. ఇటీవల మెట్రో స్టేషన్లో ఓ వ్యక్తి వద్ద బుల్లెట్ దొరకడం కలకలం రేపింది. తాజాగా పోచారంలో కాల్పులు చోటు చేసుకోవడంతో శాంతిభద్రతలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గన్ కల్చర్ పెరుగుతుండటంపై కలవర పడుతున్నారు.

# ఆమరణదీక్షకు సిద్ధమైన వైఎస్ షర్మిల

అమరావతి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ) బిల్లుల్ని చెల్లించడంలో విఫలం కావడంతో ప్రైవేటు ఆస్పత్రులు సేవల్ని నిలిపేశాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ఆంధ్రరత్న భవన్ వద్ద వైఎస్ షర్మిల నిరసన తెలిపారు. వర్షంలో తడుస్తూ స్టేచర్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీని అనారోగ్యశ్రీ గా మార్చారని షర్మిల ఆందోళన వ్యక్తం చేసారు. ఆరోగ్య శ్రీ పథకం పెట్టి వైఎస్సార్ దేవుడైతే, పథకాన్ని ఆపి చంద్రబాబు రాక్షసుడు అయ్యాడంటూ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆరోగ్య శ్రీ పేరు ఏదైనా సరే పథకాన్ని కొనసాగించాలని కోరారు. నారావారి ఆరోగ్య సేవా అని పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. వెంటనే 2700 కోట్లు ఆస్పత్రులకు విడుదల చేయాలన్నారు. గతంలో వైసీపీ 2 వేల కోట్లు బకాయిలు పెట్టింది సరే మీ బుద్ధి ఎటుపోయిందని కూటమి సర్కార్ ను ప్రశ్నించారు.
ఆరోగ్య శ్రీ పథకాన్ని బంద్ పెట్టే కుట్ర జరుగుతుందని షర్మిల ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కోమాలో నెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు. వైఎస్ కి గొప్ప పేరు తెచ్చి పెట్టిన పథకం ఆరోగ్య శ్రీ అని, పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. కూటమి సర్కార్ వైఖరి చూస్తుంటే ఆరోగ్య శ్రీ కొనసాగించే పరిస్థితి లేదని, బిల్లులు చెల్లించలేదు అని గత 14 రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలను నిలిపి వేశారని షర్మిల తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలు నిలిపి వేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిల కోరారు. ఆరోగ్య శ్రీ అందకుండా పడుతున్న బాధలకు సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ తీసివేస్తే మళ్ళీ ఆస్తులు అమ్ముకొని ట్రీట్మెంట్ చేయించుకోవాలా అని ప్రశ్నించారు. లేకుంటే వైద్యం అందలేదు అని చనిపోవాలా అని అడిగారు. ఆరోగ్య భద్రత ఇవ్వని మీరు ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కూటమి పాలన 16 నెలల్లో 5900 కోట్ల మేర బిల్లులు పెట్టారని,ఇందులో 5200 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. ఇంకా 700 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు ఆరోగ్య శ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించకపోతే తాను ఆమరణ దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

అమరావతి తమిళనాడు పై ఏర్పడిన అల్లపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెడ్ అలర్ట్ జారీ చేసిన ఆరు జిల్లాల్లో 204.5 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. 25 వ తేదీ వరకు మొత్తం కోస్తా, తూర్పు రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. బుధవారం ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు మంచి వర్షాలు కురిసినట్లు రియల్‌టైమ్ డేటా తెలిపింది. బాపట్ల, కృష్ణ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి సమయాల్లో తీవ్ర వర్షాలు పడే అవకాశం ఉంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా మంచి వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది గట్టి గాలులు, మెరుపులు, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉంది.
అనంతపురం, శ్రీ సత్యసాయి, కుర్నూలు, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. సాయంత్రం సమయాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, నిపుణులు ప్రకటించారు. వర్షాలు మధ్యస్థంగా ఉన్నప్పటికీ, 30-40 కి.మీ./గం గాలులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతాల్లో రెండు అల్ప పీడనాలు ఏర్పడ్డాయి. తమిళనాడు పై లోప్రెషర్ వ్యవస్థ తూర్పు దిశలో కదులుతూ, పుదుచ్చేరి, సౌత్ కోస్టల్ ఏపీ తీరాలకు ప్రభావం చూపుతోంది. ఈ వ్యవస్థల ప్రభావంతో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఐఎండి ప్రకారం, అక్టోబర్ 26 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయి. ఐఎండీ ట్రాపికల్ వెదర్ అవుట్‌లుక్ ప్రకారం, అక్టోబర్ 24-25 నుంచి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఒడిశా, ఉత్తర ఆంధ్ర తీరాలు ప్రభావితం కావచ్చు. ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ హై అలర్ట్ ప్రకటించింది. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు రిలీఫ్ క్యాంపులు, ఎవాక్యుయేషన్ ప్లాన్లు సిద్ధం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఐఎండీ హెచ్చరించింది.

## ఇకపై సమ్మెలు బంద్

వరకు పవర్ కార్పొరేషన్లలో సమ్మెలపై తెలంగాణ ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఆరు నెలల పాటు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భారత్‌లో సమ్మె చేసే హక్కు అందరి కార్మికులకు ఉంది. అయితే ఇది ప్రాథమిక హక్కు కాదు. చట్టబద్ధమైన హక్కు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, 1947తో పాటు పలు కార్మిక చట్టాల ప్రకారం కొన్ని రంగాల కంపెనీల్లో పరిమితులు, నిబంధనలకు లోబడి సమ్మెలు చేపట్టే హక్కు ఉంది.

**సమ్మె చేస్తే ఏమవుతుంది.?**

ఎప్పుడైనా అత్యవసర వస్తుసేవలు అందించే కంపెనీల్లో ఉత్పత్తి, సేవలు నిలిచిపోకుండా ఈ హక్కులపై పరిమితులు విధించే హక్కు ప్రభుత్వాలకు ఉంటుంది. తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటేనెన్స్ యాక్ట్, జాతీయ ఎస్మా కొన్ని నిబంధనలు రూపొందించాయి. దాని ప్రకారం, ఎసెన్షియల్ అని డిక్లేర్ చేసిన వస్తుసేవల కంపెనీల్లో సమ్మెలు చేయడంపై ప్రభుత్వం నిషేధం విధించొచ్చు. ఆరు నెలల వరకు ఈ పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆదేశాలను అతిక్రమించి ఉద్యోగులు సమ్మెల్లో పాల్గొంటే, సమ్మెలను ప్రారంభిస్తే వారిపై జరిమానాలు విధించొచ్చు. వారిని సస్పెండ్ చేయొచ్చు. ఇక అతిక్రమణలు తీవ్రంగా ఉంటే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. సమ్మె చేయడం చట్టబద్ధమైన హక్కు కాబట్టి నిషేధం విధించిన సమయంలో అది ఇల్లీగల్ అవుతుంది. ఈ నిషేధం సమయంలో సమ్మె చేస్తే దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు.

## నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

న్యూఢిల్లీ భారత జావెలిన్ సంచలనం, రెండుసార్లు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. ఆయనకు భారత ప్రాదేశిక సైన్యంలో (టెరిటోరియల్ ఆర్మీ) గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ లాంఛనాన్ని పూర్తి చేసి, నీరజ్ భుజంపై గౌరవ చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ నీరజ్ చోప్రా పట్టుదల, దేశభక్తి, నిబద్ధతకు నిలువుటద్దం వంటి వారని కొనియాడారు. క్రీడారంగంలో ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని, ఆయన క్రీడాకారులకు, సైనిక దళాలకు ఒకేలా స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు, నీరజ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న రాజ్‌పుతానా రైఫిల్స్‌లో నాయబ్ సుబేదార్‌గా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తూనే దేశానికి సేవ చేస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన ఆయన, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఆయన స్వర్ణ పతకాలు సాధించారు. దేశానికి ఆయన అందించిన సేవలు, క్రీడల్లో సాధించిన విజయాలకు గుర్తింపుగా.. నీరజ్ చోప్రాకు ఈ గౌరవ హోదాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది ఏప్రిల్ 16నే ఆమోదించారు. దీనికి సంబంధించిన అధికారిక కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. నీరజ్ చోప్రా ఇప్పటికే పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో పాటు పరమ విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం వంటి సైనిక పురస్కారాలను కూడా అందుకున్నారు.

## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నిక వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పెద్ద సంఖ్యలో దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పైన సంచలన ఫిర్యాదు వచ్చింది. మాగంటి గోపీనాథ్ వారసుడిని తానే అంటూ తారక్ ప్రద్యుమ్న తెర పైకి వచ్చారు. తన తల్లి మాలినీ దేవిని గోపీనాథ్ వివాహ చట్ట ప్రకారం పెళ్లి చేసుకున్నారని తెలంగాణ ఎన్నికల అధికారికి లేఖ రాసారు. సునీత ఎన్నికల అఫిడవిట్ లో చెబుతున్న వివరాల్లో నిజం లేదని ఫిర్యాదు చేసారు. ఇదే సమయంలో ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ సునీత పైన ఫిర్యాదులను ముందుగానే అంచనా వేసింది. దీంతో, పీజేఆర్ తనయుడు విష్ణు వర్ధన్ రెడ్డి తో మరో నామినేషన్ దాఖలు చేయించింది. ఇప్పుడు ఊహించినట్లుగానే సునీత పైన మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు ప్రద్యుమ్న ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.సునీత మాగంటి భార్య కాదని ఆరోపించారు. అంతేకాకుండా సునీత నామినేషన్ రద్దు చేయాలని ఈసీకి ప్రద్యుమ్న వినతి చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారికి లేఖ రాసారు. మాగంటి ఎమ్మెల్యే అఫిడవిట్‌లో తన తల్లి మాలిని పేరు చూపించకుండా సునీత పేరు పెట్టారని.. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న తన ఫిర్యాదులో వివరించారు. మాగంటి గోపినాథ్‌తో సునీత లీవ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నట్లు వెల్లడించారు. సునీత ఇచ్చిన ఫిర్యాదు పరిశీలించిన ఎన్నికల అధికారులు మాగంటి గోపీనాథ్‌కు సునీతా గోపినాథ్ రెండో భార్య అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం కోర్టులో తేల్చు కోవాల్సి ఉంటుందని సూచించారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ చేసారు. అదే సమయంలో సునీతకు మరింత సమాచారంతో డిక్లరేషన్ దాఖలు చేయాలని సూచించారు. అటు సునీత నామినేషన్ సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా, పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేలా విష్ణు వర్ధన్ రెడ్డితో నామినేషన్ దాఖలు చేయించారు. ఇప్పుడు సునీత నామినేషన్ ఆమోదం పొందటంతో ఉప సంహరణ సమయంలోనే విష్ణు తన నామినేషన్ విత్ డ్రా చేసుకోనున్నారు. ఇక, నేడు కేసీఆర్ పార్టీ నేతలతో జూబ్లీహిల్స్ ఎన్నికలో అమలు చేయాల్సిన వ్యూహాల పైన దిశా నిర్దేశం చేయనున్నారు.

### అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్22శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా "కార్తీక్ మాస పర్వదినం" పురస్కరించుకొని అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమవుతాయి. దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూరుస్తారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వీకరించిన స్వాములకు బుధవారం నుంచి "మకర జ్యోతి" జనవరి 14వతేది వరకు "నిత్య అన్నదానం" ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు కూడా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి.



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 22 పెబ్బేరు మండలంలోని అష్ఫాఖుల్లా ఖాన్ జయంతిని పెబ్బేరు చౌరస్త లో బుధవారం ఘనంగా జరుపు కున్నారు. అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘననివాళి అర్పించారు ఈ సందర్బంగా రాష్ట్ర అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటములో అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం గురించి వివరించారు. దేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడని, బ్రిటిష్ ప్రభుత్వంనికి వెతిరేకంగా విప్లవ ఉద్యమం చేసిన ఉక్కు మనిషిగా అభివర్ణించారు.. ఉత్తరప్రదేశ్ లోని షాజ హన్ పూర్ గ్రామం లో జమిందర్,సంపన్న కుటుంబం లో పుట్టిన మహనీయుడు అని ఉన్నత చదువులు చదివి కవిగా చరిత్ర కు ఎక్కరాని పరాయి పాలకులపై వెతిరేకంగా తన కవిత్వం లో రాశారాని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షతులై హిందూస్తాన్ రిపేబ్లీ కన్ అసోసియేషన్ లో చేరి కొన్ని పోరాల లో చురుకుగా పాల్గొన్నారాని, వివరించారు. పట్టుదల. విప్లవ్వద్యమం పట్ల నిబద్దత కలిగిన అయన 27 సంవత్సరాలకే ఉరి కోయ్య లకు ఎక్కారు, ఉరి తడును స్వయంగా తన మెడ లో వేసుకున్న మహా మనిషి అష్ఫాఖుల్లా ఖాన్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అవాజ్ కమిటీ కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా,అవాజ్ మండలం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్,, మాజీ కో అప్సన్ ఎండి ముస్తాక్, ఉపాధ్యక్షులు నిజమోద్దీన్, అర్బబ్, మొహమ్మద్ ఖతల్ భాయ్,పట్టణ అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ బద్రుద్దీన్ ఎంఐఎం అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్, బాషా ఆర్టీఓ ఏజంట్, అతీఖ్ పాషా, రహుల్ జావీద్, మొయిన్, ఏక్బాల్. ఖాయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు

## సమర్పించిన ఎమ్మెల్యే జారె



తొలిసమయం, అశ్వారావుపేటఅక్టోబర్, 22.అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం (సెక్రటేరియట్) లో ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఫ్) కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను నేడు సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు
అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాలధారణ





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 22 పెబ్బేరు మండలంలోని దేశ నలుమూలల అయ్యప్ప స్వామి భక్తులు ఎక్కడ ఉన్నా "కార్తీకమాసం" రాగానే అయ్యప్ప స్వామి దీక్షలు స్వీకరిస్తారు. కార్తీక మాసం రోజు నుంచి మకరజ్యోతి దర్శనం వరకు ఎక్కువగా మాలధారంలో ధరిస్తుంటారు. అలాగే మెట్ల పూజ కూడా కొంతమంది స్వాములు దీక్షలోనే ఉంటారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని అయ్యప్ప స్వాములు 60 మంది అయ్యప్పస్వామి దీక్షను స్వీకరించారు. నేటి నుంచి మండలకాలం పాటు అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షలో ఉంటూ... ఉదయం, సాయంత్రం తల స్నానాలు ఆచరించి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఏకభుక్తం తో "భిక్ష" స్వీకరిస్తారు. నేలపై సేద తీరుతారు. కఠినమైన నియమాలతో ఉంటారు. మాలధారణ వేసిన స్వాములు గురుస్వామికి అనుసంధానంలో ఉంటూ, స్వామివారి సేవలు చేస్తూ, నిత్యం అయ్యప్ప స్వామి నామస్మరణ స్మరిస్తూ... మండల కాలం పాటు దీక్ష కొనసాగించాలని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గురుస్వాములు, అయ్యప్ప స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక పూజలు



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 22 పెబ్బేరు మండలంలోని కార్తీక మాసం రాగానే దేశంలో ఉన్న శివాలయాలుకిటకిటలాడుతాయి. కార్తీక మాసం శివుడికి ఎంతో ప్రీతి అని... కార్తీక మాసం లో శివుడికి అభిషేకాలు, అష్టోత్తరాలు, ఆకాశదీపం, శివపార్వతుల కళ్యాణం వివిధ కార్యక్రమాలు చేపడుతుంటారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటిరోజు తెల్లవారుజామున రామలింగేశ్వరునికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అలంకరణ అనంతరం స్వామికి అష్టోత్తరాలు, ఆకాశదీపంతో ప్రత్యేక మంగళ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ భక్తులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేర్ మోడల్

## కళాశాలలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 22 పెబ్బేరు మండలంలోని కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కొమరం భీమ్ గారి యొక్క జయంతి సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్ జల్, జంగిల్, జమీన్ ఒక జీవన తత్వంభారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనది. ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయి. అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి.1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సోంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందిబీ అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది.భీమ్ యొక్క మొదటి తిరుగుబాటు, తన కుటుంబం భూమి కోల్పోయి కెరమెరి ప్రాంతానికి వలస వెళ్ళిన తర్వాత జరిగింది. అక్కడ కూడా జమీందారీ వ్యవస్థ తన పిరికివంతుల పాలన కొనసాగించింది. భీమ్, అప్పటి న్యాయవిరుద్ధ పరిస్థుతులపై తిరుగుబాటు చేసి, తాను నమ్మిన విలువల కోసం పోరాటం మొదలు పెట్టాడు. ఆయన ఉద్యమం ఎటువంటి విరోధం, భయాన్ని తలపెట్టకుండా, ఒక నమ్మకం, ఆశతో సాగింది.అస్సాం టీ తోటల్లో పని చేస్తూ పన్నుల నుంచి విముక్తి కోసం, కార్మికుల హక్కులపై



అవగాహన పెంచుకున్న భీమ్, తిరిగి తన స్వస్థలానికి వచ్చి గిరిజనుల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మొదలుపెట్టాడు. ఆయన ఏకైక లక్ష్యం ౦ గిరిజనుల జీవితంలో ఆత్మగౌరవం, స్వేచ్ఛను తీసుకురావడం. అందుకే, 1930లో నిజాం పాలనకు వ్యతిరేకంగా "జల్, జంగిల్, జమీన్" అనే నినాదాన్ని ముందుకు నడిపించాడు. ఇది గిరిజనుల పర్యావరణ హక్కులు, భూమి, నీరు, అడవి పట్ల ఉన్న సంబంధాన్నిప్రతిబింబించింది.కొమరం భీమ్ ఉద్యమం 1928%-%1940 మధ్య జోడేఘాట్ అడవుల్లో కేంద్రంగా ఏర్పడింది. భీమ్ తన సహచరులతో కలిసి, నిజాం ప్రభుత్వానికి సవాలు విసిరి, ఈ ప్రాంతం నుండి పోరాటం నడిపించాడు. రజాకార్ల దుర్మార్గాలు, నిజాం సైన్యం తమ కార్యకలాపాలను నిరోదించడానికిప్రయత్నించాయి. కానీ భీమ్ తిరిగి, తన మనుగడతో గెరిల్లా పోరాటం చేసాడు. అతని పోరాటం భక్తి, చైతన్యం ఆధారంగా కొనసాగింది. ఎప్పటికప్పుడు ఈ పోరాటం స్వతంత్రతకే పరిమితం కాకుండా, గిరిజనుల జీవనహక్కుల పరిరక్షణకు, భూమి, అడవి వంటి జీవనాధారాలకు సంబంధించినది.1940లో, అక్టోబర్ 27న, నిజాం సైన్యం జోడేఘాట్ వద్ద భీమ్ స్థావరాన్ని ముట్టడించింది. తుపాకులు తక్కువగా ఉండి, కానీ అతని ధైర్యం మరియు శక్తి ప్రాచుర్యం పొందింది. చివరగా, నిజాం సైన్యం చేతిలో వీరమరణం పొందిన భీమ్, గిరిజన చరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందాడు. ఆయన పోరాటం మృతిచెందినా, "జల్, జంగిల్, జమీన్" అనే తత్వం ప్రతిఫలిస్తుంది.
భీమ్ పోరాటం హింస పట్ల వ్యతిరేకంగా సాగింది. మావోయిస్టు వర్గాలు ఆయన పేరు, ఉత్పత్తికి వినియోగించే ప్రయత్నాలు చేసినా, భీమ్ పోరాటం సాయుధ పోరాటం కాదు, ప్రజల మనోధైర్యం ద్వారా ప్రజా హక్కులను సాధించేందుకు సాగినది. ఆయన తత్వం హింస పట్ల నిరసన, శాంతి మరియు సహకారంలో నడిచింది. అతని జీవితం ఆత్మగౌరవాన్ని, గిరిజనుల హక్కులను కాపాడేందుకు సరికొత్త దిశను చూపింది.ఆయన ఆలోచనలు, "జల్, జంగిల్, జమీన్" నినాదం, నేడు పర్యావరణ పరిరక్షణ, గిరిజన హక్కుల సాధన, స్వాభిమానానికి మార్గదర్శిగా నిలిచాయి. ఈ సందేశం, 2006లో పార్లమెంటు ఆమోదించిన "%ఖీశీతీవర్ =అస్త్రష్ట్రం చాఖ్%" ద్వారా చట్టబద్ధంగా ప్రయోజనంగా మారింది. పర్యావరణం, వనరుల పరిరక్షణ, స్థానిక సమాజ హక్కులు, ప్రజాస్వామ్యస్వయంపరిపాలన పై భీమ్ ఉద్భవించిన ఆలోచనలు నేటి రోజున, సమకాలీనంగా మారాయి.
ఇది కూడా మనం గమనించాల్సిన అంశం, కొమరం భీమ్ త్యాగం హింసతో కాకుండా, ప్రజా చైతన్యంతో ప్రేరేపితమైంది. "జల్, జంగిల్, జమీన్" ఆయన తత్వం మనలో గౌరవాన్ని, ప్రకృతిని, స్వాభిమానాన్ని పరిరక్షించడానికి మైలు రాయి.
భీమ్ జీవితం, 21వ శతాబ్దంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలి. మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారింది. ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదు, మన అందరి భవిష్యత్తు కోసం. "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ నగర కార్యదర్శి శివ, ఓంకార్ కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాన్యం వీరుని జయంతి వేడుకలు.

### తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి

### రాజవసానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి.

### కొమురం భీమ్.పప్పుల వెంకన్న (108)

తొలి సమయం :ఇనుగుర్తి, అక్టోబర్, 22: ఇనుగుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108)ఆధ్వర్యంలో మహనీయులైనటువంటి మాన్యం వీరుడు కొమరం భీమ్ జయంతి వేడుకలు అంబేద్కర్ సెంటర్లో చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో అధ్యక్షులు పప్పుల వెంకన్న (108), ప్రధాన కార్యదర్శి మహంకాళి రామ్ సలీమ్, కోశాధికారి గోపంతాస్ కృష్ణ, మరియు ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు సింగల్ విండో చైర్మన్ దీకొండ వెంకన్న, గుజ్జునూరి బాబురావు, జాటోత్ హరిచంద్, పింగిలి శ్రీనివాస్, బేతమల చంద్రయ్య, చిన్నాలకట్టయ్య, గండు నాగయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య , దార్ల భాస్కర్,గుజ్జునూరి వెంకన్న (గడ్డం),బూర రజినికాంత్ ,,పప్పులయాకయ్య,బేతమల్ల మధు చీదురు రాము సలీం,బద్రు, జంపయ్య,తదితరులు పాల్గొన్నారు



## 69వ SGFI జోనల్ స్థాయి క్రీడోత్సవాలు.

### హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్

### ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





తొలి సమయం తొర్రూరు అక్టోబర్22తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో 69వ %ూ+ఖీ×% జోనల్ స్థాయి కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ ఎంపిక క్రీడోత్సవాలు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరిచేలా అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత. గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగే ప్రతిభలు ఎన్నో ఉన్నాయి. అలాంటి పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వడం, వారికి వేదిక కల్పించడం మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, అని తెలిపారు..

క్రీడలు శారీరక దృఢతతో పాటు మానసిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, టీమ్ స్పిరిట్ వంటి విలువలను క్రీడల ద్వారా అలవర్చుకోవాలని సూచించారు.

ఈ క్రీడోత్సవాల నిర్వహణకు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ. 1,30,000 (ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం మరింత ప్రేరణాత్మకంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాఠశాల తరఫున అధ్యాపకులు మాట్లాడుతూ, ఝాన్సి రాజేందర్ రెడ్డి సామాజిక సేవలకు మాటలు సరిపోవు. గ్రామీణ విద్యార్థులకు క్రీడా అవకాశాలు కల్పించడంలో వారు చూపుతున్న దాతృత్వం ప్రశంసనీయం, అని అన్నారు. ట్రస్ట్ గతంలో కూడా పలు జిల్లాలో గ్రామాల్లో విద్యా సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళా సాధికారత కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసులు గెలుచుకుంది. ఈ క్రమంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల అభివృద్ధికి చేయూతనందిస్తోంది..

కార్యక్రమం ముగింపు సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి విజేత విద్యార్థులకు బహుమతులు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. మీ కృషి, ప్రతిభ రాష్ట్ర స్థాయిలో వెలుగొందాలని



కోరుకుంటున్నాను, అని వారు విద్యార్థులను ప్రోత్సహించారు..కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



తొలి సమయం, భద్రాచలంఅక్టోబర్, 22.చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో (పి హెచ్ సి) నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులు మరియు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఒక డాక్టర్ గా మొదలైన నా ప్రస్తావనం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచే చర్ల మండల కేంద్రంలో గిరిజనులకు మరియు గిరిజనేతరులకు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల పీహెచ్సీ నిధులు కేటాయించి పరికరాలను, వైద్యులను మరియు సిబ్బందిని ఏర్పాటు చేసి ఆపరేషన్ మొదలు పెట్టడం జరిగింది. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ లో పాల్గొన్నారు.అనంతరం చర్ల పి హెచ్ సి లో డెంటల్ వైద్య సేవలను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మారుమూల ప్రాంత ప్రజల కష్టాలను తెలుసుకొని తీరుస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మండల ప్రజలు, ప్రముఖులు అభినందించారు.

అనంతరం చర్ల మండల పి హెచ్ సి డాక్టర్లను స్థానిక ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం స్ఫూర్తితో ఉద్యమం

## -ఆదివాసి అమరవీరుల పోరాట ఫలితమే

## రాజ్యాంగంలో ఆదివాసులకు హక్కులు-చట్టాలు

తొలి సమయం, ఆళ్లపల్లిఅక్టోబర్, 22.

బుధవారం నాడు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి మండలం మార్కోడు ఆశ్రమ పాఠశాల లో నందు ఆదివాసి పోరాట అమరవీరుడు కొమరం భీమ్ 124వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం. రమేష్ మాట్లాడుతూ భూమి నీరు అడివి అందులోని సంపద పూర్తిగా ఆదివాసీలే అనుభవించాలని అవన్నీ కూడా ఆదివాసుల హక్కు అని నిజం నవాబు గుండెల్లో రైలు పరిగెత్తించిన మహావీరుడు కొమరం భీమ్, జమీందారులకు పెత్తందారులకు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగింది. జల్ జంగిల్ జమీన్ నినాదంతో కొమరం భీమ్ అలుపెరగని పోరాటం చేసి ఉన్నాడని వారి పోరాట స్ఫూర్తిని ఆశయ సాధనని కొనసాగించడం కోసం, భవిష్యత్ తరాలు మనగడం కోసం, ప్రస్తుత ఆదివాసి తరాలు ఉద్యమించవలసిన అవసరం ఉందని ఆయన సూచించారు. కొమరం భీం లాంటి స్వతంత్ర సమరయోధులు వల్లనే భారత రాజ్యాంగంలో జైపాల్ సింగ్ ముండా చొరవతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదివాసులకు ప్రత్యేక హక్కులు కల్పించి వాటి రక్షణకు చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఆదివాసి అమరవీరుల పోరాట ఫలితంగా ఆదివాసులకు దక్కిన రాజ్యాంగ పలాలు అందరిని ద్రాక్షగాని మిగులుతున్నాయని దీనికి కారణం పాలకులు ప్రభుత్వ అధికారులని ఆయన విమర్శించారు. ఆదివాసీల చట్టాలు



అమలు కోసం హక్కులు కల్పించడం కోసం, విద్య ఉద్యోగ ఉపాధి ఫలాలు ఇవ్వడం కోసం, రక్షణ భద్రత కోసం, ఆదివాసీల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఏ ) ఆదివాసులకు ఉపయోగపడకుండా నాన్ ట్రైబల్స్ అభివృద్ధి సంస్థలుగా మారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసీల అమరవీరుల పోరాట ఫలితంగా భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ రాజకీయ రిజర్వేషన్లతో గెలిచిన ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీలు ఆదివాసి సంక్షేమం అభివృద్ధి చట్టాల అమలు హక్కులు సాధన కోసం కృషి చేయడం మానేసి నాన్ ట్రైబల్స్ కి ఊడిగం చేస్తూ ఆదివాసి చట్టాలను నాన్ ట్రైబల్స్ కు తాకట్టు పెడుతూ, ఆదివాసి హక్కులను నాన్ డ్రైవర్స్ కు దోచిపెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివాసి రిజర్వేషన్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఆదివాసీ సమక్షమం కోసం, అభివృద్ధి కోసం, చట్టాలు అమలు కోసం కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో ఆదివాసీ చట్టాలు అమలు విషయం లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్యలు తీసాడుకోవాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

కార్యక్రమం లో పాయం. నరసింహారావు. గొగ్గల వినోద్ కొమరం చంటి. మర్కోడ్ ఆశ్రమం పాఠశాల ఉపాధ్యాయులు ఈసం. ముత్తయ్య. ఈసం. రవీందర్. ఇర్ప. బాలకృష్ణ సడియం. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్.

### చరిత్ర మరువని యోధుడు కొమురం భీమ్.

### మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్.బి

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 22. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే %ం% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ . భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ పార్టీ మరియు మండల పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఇల్లందు పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది.బి



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే %ం% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ,ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ అని, 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం అని గుర్తు చేసుకున్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ అని,స్వయం పాలన అస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క కొమురం భీమ్ అని కొనియాడారు. అటువంటి మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ విగ్రహానికి నివాళులర్పించిన ఇల్లందు ఎమ్మెల్యే

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 22.

కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఇల్లందు బస్టాండ్ సెంటర్ నందు కొమరం భీం విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్.. జంగల్.. జమీన్ కోసం నైజాం నవాబులపై తిరుగుబాటు చేసి అసువులు బారిన ఆదివాసి వీరుడు కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి, స్వయం పాలన ఎప్పటికీ చరిత్రలో నిలిచి ఉంటాయని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు.



తెలంగాణ సాధనకు కూడా బీం స్ఫూర్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ గారు, మాజీ సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, కల్తీ పద్మ, మాజీ ఎంపీటీసీ పూణెం సురేందర్, ఏ ఎం సి డైరెక్టర్ బుల్లి రాజు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, జిల్లా శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూనెం మధు యువజన కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్%ం%టీం లాయర్ సత్యనారాయణ, ముక్తికృష్ణ, ప్రవీణ్, తాటి రాంబాబు, కుంజ వసంతరావు, ఎట్టి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ పోరాటాలకు కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం

### గిరిజన సంక్షేమన్ని విస్మరిస్తున్న పాలకులు

### -టి ఏ జీ ఎస్, సీఐటీయు.

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 22ఆదివాసీ గిరిజన పోరాటాలకు కొమరం భీమ్ స్ఫూర్తిదాయకం అని గిరిజన సంక్షేమన్ని విస్మరిస్తున్న పాలకులపైన కొమరం భీమ్ స్ఫూర్తితో పోరాడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఏ జీ ఎస్), సీఐటీయూ జిల్లా నాయకులు వజ్జ సురేష్, అబ్దుల్ నబి పిలుపునిచ్చారు.

కొమరం భీమ్ 125 వ జయంతి సందర్భంగా పట్టణం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద కొమరం భీమ్ జయంతి నిర్వహించి వారి చిత్ర పటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు అని అన్నారు.గత 41 రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ లో హాస్టల్ వర్కర్లు సమ్మె చేస్తున్న పట్టించుకోవడలేదని అన్నారు. గిరిజనులను ఉద్దరిస్తున్నాం అని చెప్పుకుంటూ వారిని అణచి వేస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ లో హాస్టల్ వర్కర్ల పరిస్థితి దారుణంగా మారిందని అన్నారు. కొమరం భీమ్ చూపిన పోరాట బాటలో నడవాలని అధికారుల, పాలకుల బెదిరింపులకు బయపడవద్దని అన్నారు.

ఈ కార్యక్రమం లో టి ఏ జీ ఎస్,సీఐటీయూ నాయకులు కొడెం బోస్, తాళ్లూరి కృష్ణ, కేవీపీస్ నాయకులు మన్నెం మోహన్ రావు,రాజు నాయకులు రామకళ, లక్ష్మి, ప్రసాద్,రామారావు, జయ,మరియు హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పాల్వంచ మండల కేంద్రంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

తొలిసమయం , పాల్వంచఅక్టోబర్ , 22.

కొమరం భీమ్ 124 వ జయంతి సందర్భంగా జి. ఎస్. ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ ఆఫీస్ నందు పాల్వంచ మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చెయ్యలని ఆదివాసీల హక్కులు చట్టాలను సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని ఆదివాసీలు ఐక్యంగా



ఉద్యమించాలని ఆదివాసి యువత యువకులు చదువుల్లో, ముందుకు సాగాలని రాజకీయ, ఆర్థిక, వ్యాపార , ఉద్యోగ రంగంలో అభివృద్ధి చెందాలని రాబోయే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తూ భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలని తెలియజేస్తు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు, సోయం సత్యనారాయణ, పద్దం నాగరాజు, కొంద్రు శ్రీరాములు, డాక్టర్ కాల్వ భూషణం,అరేం మహేష్ ,కొర్స దుర్గారావు ,శేట్టిపల్లి బాబురావు,సోడే మదు,మడకం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం బి డ్రగ్స్ పై యుద్ధం

తొలి సమయం , ఇల్లందుఅక్టోబర్, 22.పోలీస్ అమరవీరుల సందర్భంగా ఎల్లందు సాహితి డిగ్రీ కళాశాలలో, చైతన్యంబి డ్రగ్స్ పై యుద్ధం. కార్యక్రమాన్ని నిర్వహించారు.డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన, ఈ మత్తు మహమ్మారి నుండీ భవిష్యత్ తరాలను రక్షించాల్సిన బాధ్యత ఒక్కరికి ఉందని, ఇల్లందును మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆరోగ్యకరమైన ఇల్లందును ఏర్పాటు చేయడానికి మీ సహకారం కావాలని యువతను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి చంద్రభాను హాజరయ్యారు. ఎస్సై సూర్యం ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఘనంగా కొమరం భీమ్ 125వ వర్ధంతి



తొలి సమయం, గుండాలఅక్టోబర్, 22.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో కొమరం భీం విగ్రహం దగ్గర కొమరం భీమ్ 125వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం పూలమాల వేసి ఆదివాసీ నాయకులు పాల్గొని మాట్లాడారు.
నాటి నిజం పరిపాలనకు వ్యతిరేకంగా బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీలకు ప్రత్యేకమైన అస్తిత్వం కావాలని మా ఊళ్లో మా రాజ్యం స్వయంపాలనకై ఉద్యమించాలని నడి వయసులోనే గూడేలను తట్టి లేపి కూడు, గుడ్డ, నీరు, ఆదివాసి ప్రాంతంలో ఆదివాసీలకే చెందాలని నడుం కట్టి భుజాన తుపాకీ పట్టి ఎదురొడ్డి నిలిచిన కొమరం భీమ్ వర్ధంతిని నేడు అన్ని ఆదివాసి గూడాలలో ఘనంగా నిర్వహించుకోవాలని కొనియాడారు. విద్యా, వైద్యం, ఉద్యోగం అవకాశాలలో ఆదివాసీలు వెనుకబాటుతనం కలిగి ఉన్నారని నేటికీ గ్రామాలలో రోడ్లు, హాస్పటల్స్, బడులు, సిగ్నల్స్, లేక యువత అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి పథంలో నడిపించాలనే నాడు కొమరం భీమ్ బూటకపు ఎన్కౌంటర్లో అమరుడు అయ్యాడు. కొమరం భీమ్ ఏ ఆశయం కోసం అయితే తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా తృణప్రాయంగా అమరుడయ్యాడు అతని ఆశయం కోసం ప్రతి ఒక్క ఆదివాసి చైతన్యమై ఆదివాసి గూడేలలో ఉన్నతమైన చదువులు చదివి అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు, జల్, జంగిల్, జమీన్, నినాదమై ప్రతి ఒక్క ఆదివాసి చైతన్యం కలిగి ఆదివాసి అస్తిత్వాన్ని మనుగడను జాతి ఆచార సంప్రదాయాలను తరతరాలుగా గుర్తుండిపోయేలా కార్యక్రమాలు ప్రచారాలు నిర్వహించాలని అన్నారు లిఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఇర్ప బుచ్చయ్య, ఇర్ప కృష్ణ, కల్తీ శ్రీను, దానసరి లక్ష్మయ్య, ఇర్ప కృష్ణ, సురేందర్ భాస్కర్ రమేష్ నారాయణ సంపత్ కార్తీక్ జంపయ్య రాజేష్ పాల్గొన్నారు.

### దిశా కమిటీ సభ్యుడు గుజ్జునూరి బాబురావుకు సన్మానం.



తొలి సమయం:ఇనుగుర్తి అక్టోబర్ 22:ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గుజ్జునూరి బాబురావు ను జిల్లా అభివృద్ధి పథకాల సమన్వయం పర్యవేక్షణ కోసం నిర్వహించబడే దిశా కమిటీలో గౌరవ పార్లమెంట్ సభ్య లు బలరా%శీ% నాయక్ ఛైర్మెన్ ఉన్న దిశా కమిటీలో బాబురావు గారిని కమిటీ మెంబర్ గా నియమించిన శుభ సందర్భంలో ఇనుగుర్తి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు పప్పుల వెంకన్న (108)ఆధ్వర్యంలో గుజ్జునూరి బాబు రావుకు శాలువా తో ఘనంగా సన్మానం చేసినారు. బాబు రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు దిశా కమిటీ సెక్రటరీ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుంది అని ఈ కమిటీ లో ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఇనుగుర్తి గ్రామనికి చెందిన ఒక దళిత బిడ్డకు చోటు దక్కడం చాలా అదృష్ట%శీ% అని,గ్రామానికి చెందిన ప్రజా సమస్యలను ఈ కమిటీకి తెలియపరచడం ద్వారా సమస్యలకు పరిష్కార మార్గాలను కనిపెట్టడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108), ప్రధాన కార్యదర్శి మంకాళి సలీమ్, కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణ మరియు అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు సింగిల్ విండో ఛైర్మన్ దీకొండ వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, జాటోత్ హరిచంద్, పింగిలి శ్రీనివాస్, గండు నాగన్న, చిన్నాలకట్టయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య,, దార్ల భాస్కర్, గుజ్జునూరి వెంకన్న, పప్పుల యాకయ్య, బేతమల్ల మధు, బూర రజినికాంత్, చీదురు రాము, భద్రు సలీమ్ జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ అధినాయకులతో, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు



తొలి సమయం, ఖమ్మంఅక్టోబర్, 22.హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ అధినాయకులతో. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకురాలు భూక్య సునీత.
హైదరాబాదులో మంత్రి పొంగిలేటి. క్యాంపు కార్యాలయంలో. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని. ఎంపీ బలరాం నాయక్. మాజీ భారత క్రికెటర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మహమ్మద్ అజారుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు. పెద్దపీట వేస్తుందని. కష్టపడే కార్యకర్తలకు.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని. ఈ కార్యక్రమంలో తెలిపారు కోసం మెరుపు. గత కొన్ని రోజులుగా. ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షుడు. పదవికి, కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణ తీసుకోవడం. ఢిల్లీ అధిష్టానం సలహా మేరకు ఈ పదవి ఎవరిని వరిస్తుందో తెలియక సతమాతమవుతున్న తరుణంలో. మంత్రి పొంగిలేటిని కలిసిన. భూక్యా సునీత ,మహిళనైనా ఈ పదవి నాకు ఇస్తే ప్రజలతో మమేకమై. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచనతో పనిచేస్తానని మంత్రితో తెలిపారు.

### చదువుకున్న బడికి సేవ చేయడం ఒక వరం.



తొలి సమయం:ఇనుగుర్తి,అక్టోబర్ 22: ఇనుగుర్తి గ్రామా పరిసర ప్రాంతానికి చెందిన యువ నాయకుడు మరియి సామాజిక సేవకుడు భూక్య శోభన్ బాబు తాను చదువుకున్న ఇనుగుర్తి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పిల్లలకు అధునాతన టెక్నాలజీని అందించే కంప్యూటర్ ను బహుమతిగా అందిచారు. శోభన్ బాబు మాట్లాడుతూ మనం ఎంత ఎదిగిన కన్నవారిని, ఉన్న ఊరిని, చదువుకున్న పాఠశాలను ఎప్పటికీ మరువకూడదు అని ఈ పాఠశాలలో చదుకున్న నేను ఈ పాఠశాల కే సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అని పాఠశాలకు అవసరమైన అది నా తన టెక్నాలజీ అందించే పరికరాలు, సామాగ్రి అందించడంలో ముందు ఉంటాను అని ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూప రాణి, మాట్లాడుతూ భూక్యా శోభన్ బాబు ఈ పాఠశాల లో చదివి ఎంతో గౌరనీయమైన స్థాయి లో ఉండి నిరంతరం గ్రామ అభివృద్ధి విద్యా,ప్రోత్సాహం యువత అభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు అని ఆయన సంకల్పం సేవే సంతోషం విద్యే అభివృద్ధి అనే దానికి అద్భుత ఉదాహరణగా నిలుస్తుంది అని, చెప్పారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు మిత్ర బృందం దార్ల భాస్కర్, గంజి రాజేందర్ రెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి,దేవేంధర్ మధు, వీరేష్, యాకయ్య, రాజు రంగన్న, లక్ష్మణ్, అశోక్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు లో న్యాయతీర్పుకు

# సమయం ఆసన్నం అయ్యింది

**లంబాడాలపై సుప్రీంకోర్టులో న్యాయం తీర్పుకు సమయం ఆసన్నమైందని,త్వరపడి ఆదివాసీల సభలు సమావేశాలు, జరిపి ఆదివాసీల ఉద్యమ భాలాన్ని తెలియజేయడానికి భద్రాచలంలో ధర్మ యుద్ధ సభకు పిలుపు నిచ్చామన్నారు. సుమారు లక్ష మంది ఆదివాసులతో జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేశామని అన్నారు. అంతటితో ఆగకుండా 9 తెగలను కనెక్ట్ చేయడం కోసం నిర్వీరామంగా ఆదిలాబాద్ చేరుకున్నానని యాపలగడ్డ దండారి ఉత్సవాల్లో పాల్గొని ఐక్యకార్యాచరణ భవిష్యత్తు కార్యక్రమాలను తెలియజేస్తున్నానని అన్నారు, మన 5వ షెడ్యూల్ భూభాగం లో లంబాడాలు అటెండర్ ఆయా, నర్స్, ఉద్యోగాలు కూడా వదల కుండా ఎస్పీ కలెక్టర్ స్థాయి ఉద్యోగాల్లో ఆదివాసీలు కంటికి కనిపించకుండా మన బ్రతుకులు ప్రశ్నర్థకం అవుతున్నాయని అన్నారు, మన ఆదివాసీ యోధులు చరిత్రలు కనుమరుగు చేస్తున్నారని అన్నారు. మనవి కాని వలస అధ్యాత్మికి సంబంధించిన సంకీమాత అలాంటి దేవుళ్లను మనపై రుద్దుతూన్నారని అన్నారు. చివరి అంతిమయుద్ధంగా ఆదివాసి ధర్మ యుద్ధ ప్రకటన చేశామని. మన పక్షాన సుప్రీంకోర్టు తీర్పు కు సమయం ఆసన్నమైందని అన్నారు.. ఇప్పుడు మనం ఉద్యమించకుంటే ఆదివాసి చరిత్ర మనని క్షమించదని అన్నారు.. ఈనెల 26న మానుకోటలో జరిగే మార్చి ఫాస్ట్ కు అశేషంగా ఆదిలాబాద్ ఆదివాసి శ్రేణులు తరలి రావాలని అన్నారు ఆదిలాబాద్ ఆదివాసీలతో ఉద్యమ నిబద్ధతే నాలో జ్ఞానోదయాన్ని కలగజేసిందని, అదే స్ఫూర్తి తో భద్రాద్రి ఉమ్మడి జిల్లా ఆదివాసీలను ప్రభావితం చేసి ఐక్యతకు నాంది పలికాను అని ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త 9 తెగల సమన్వయకర్త, ఆదివాసి జాక్ ఛైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఏపలగడ్డ దండారి ఉత్సవాల్లో చుంచు రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...**

- **ఈ నెల 26న మానుకోట జిల్లా కేంద్రం లో తలపెట్టిన మార్చి పాస్ట్ కు వేలాదిగా తరలివచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మన ఉద్యమఉద్రితిని తెలియ జేయకుంటే ఆదివాసీ చరిత్ర, భవిష్యత్తు తరాలుకు అన్యాయం చేసిన వాళ్ళుగా చరిత్ర క్షమించదు..**
- **ు త్వరపడి మనం ఆదివాసి సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ఒక్కతాటి పైకి తేవడం కోసమే భద్రాచలం ధర్మయుద్ధసభ ఏర్పాటుచేసాం -సభ సుమారు లక్ష మందితో సక్సెస్ అయ్యింది**
- **ఇదే ఆదును ఆలస్యంచెయ్యొద్దు!రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వార్థాలు, స్వప్రయోజనాలకు తావులేదు ఉన్నది ఒక్కటే జాతి ఆస్తిత్వం సంక్షేమం 5వ షెడ్యూల్ లో వలస లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించడమే**
- **2017 లో హైదరాబాదులోని సరూర్ నగర్ సభలో ఆదిలాబాద్ ఆదివాసీల ఉద్యమ నిబద్ధతతే నాలో జ్ఞానోదయం కలిగించింది, ఫలితంగా 9 తెగల సమన్వయకర్తగా 5 ఐదు రాష్ట్రాలను ఐక్యతకు నడుం కట్టాను**
- **ఆదివాసీల్లో రాజకీయ నాయకులు సంఘాలు ఎన్నైనా ఉండని, ఆదివాసి కోయతూర్ ధార్మిక సంస్కృతి పునరుద్ధరణ వేదికగా 9 తెగలను ఐక్యం చేసి లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించడానికి నడుం కట్టాను**
- **రచ్చకోట జాలిష్ రావ్ పంద్రం మహరాజ్ దీవెనలు నన్ను ముందుకు నడిపుస్తున్నాయి, ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను**
- **ఆదివాసి జాక్ ఛైర్మన్, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ**







**తొలి సమయం డెస్క్ హైదరాబాద్/ ఆదిలాబాద్/ యాపలగడ్డ అక్టోబర్ 21:**
ఆదిలాబాద్ చేపల గడ్డలో దండా రి ఉత్సవాలను ఏర్పాటు చేసి నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన సార్ మెడి ఆత్రం సోనెగా దాదా, మందాడి భీమ్రావు దాదా, ఆధార్ సొసైటీ సభ్యులు ఆత్రం చలపతిరావు, దేవరీ శ్రీరామ్ మనోహర్ దాదా, ఇంకా నన్ను ముందుకు నడిపించే దాదాలకు. మరియు ఆదివాసీల తరుపున చారిత్రక ఉద్యమానికి పునాదిగా నన్ను వెన్ను తట్టి నిలబెడుతున్న రెచ్చకోట జాలిస్ రావ్ పంద్రం మహారాజ్ కు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని జాక్ ఛైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు..ఏపల లగడ్డ దండోరా ఉత్సవంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి 9 తెగల స్థితిగతులను కండ్లకు కట్టినట్టుగా వివరించారు, లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరిన 49 సంవత్సరాల నుండి ఆదివాసి యువత నిర్వీర్యమై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, మన పిల్లలకు రావలసిన విద్య ఉద్యోగ అవకాశాలు తన్నుకపోతున్నారని, లంబాడాలు వేల సంఖ్యలో డాక్టర్లు యాక్టర్లు సైంటిస్టులు పోలీస్ ఆఫీసర్లు కానిస్టేబుల్ హోంగార్డులు అంగన్వాడీలు ఆయాలు, చివరకు ఆరోగ్య కార్యకర్తలు చివరకు అటెండర్లు స్వీపర్స్,అయ్యారన్నారు, ఆదివాసీ పిల్లలు, పోషకాహర లోపం తో మృత్యుత పడుతున్నారని అన్నారు.కార్పొరేట్ వ్యాపారాలుగా బడా కాంట్రాక్టర్స్ గా అవతారం ఎత్తి, ఆర్థికంగా పరిపుష్టి అయిన లంబాడాలు మిగతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవాంచిత ప్రభావన్నీ చూపెడుతూ.. అసమతుల్యతకు కారణం అవుతున్నారని అన్నారు.
మన ఆదివాసీల్లో సంఘాలు, రాజకీయ పార్టీలు దృక్పదాలు అభిప్రాయాలు భావజాలాలు ఏవైనా సరే అంతిమంగా ఆదివాశీలం ఐక్యత అనివార్యం అన్నారు, మన ఆదివాసీలను ఏకం చేయడానికి పహాండీ పాడ్ కృపార్ లింగో దేవుడు ఉన్నాడు ఇప్పుడు ఎవరున్నారు అని ప్రశ్నించారు. మంచికి చెడుకు వెలుగుకు చీకటికి, అవినీతికి దోపిడీకి వ్యతిరేకంగా బోధించే గతంలో ఆదివాసీల్లో గురువులు ఉండేవారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. అందుకే నేను సరూర్ నగర్ లో జరిగిన ఆదివాసీ ఉద్యమ సభలో ప్రేరణ పొందాను అప్పటి నుండి భద్రాచలంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం నుండి ఆదిలాబాద్ రచ్చ కోట వరకు నేను ఆదివాసీ గొంతుకనై, ఆదివాసిఆదివాసీ దార్మిక సంస్కృతి పునరుద్దరణ అంశాన్ని వేదికగా చేసుకుని 9తెగల ఆదివాసీలను ఐక్యం చేయడానికి కంకణం కట్టుకొని ఎండ, వాన, చలి, అనక, రాత్రింబవాళ్ళు నిద్రాహారాలు మాని గాలిలో దూలిలో సుడిగాలి ప్రయాణాలు చేస్తున్నానని,ఉద్వేగానికి గురయ్యారు. నన్ను ఆదివాసీ దేవుళ్ళు సమ్మక్క సారక్క జంగుబాయి మాత కృపతో నడుస్తున్నాని అన్నారు. దైవ కార్యక్రమానికి ఏ రకమైన స్వార్ధచింతన మదిలో ఉన్నా కానిముందుకు పోలేమని అన్నారు.. మన ఆదివాసీ సంఘాలు ఎప్పటికీ మన సభలు సమావేశాలను విందులు వినోదాలు, ఎంజాయ్ మెంట్, గా భావిస్తూ మన భవిష్యత్తును ప్రశ్నర్థకం చేస్తున్నారని, అందుకే మనం ముందుకు పోలేక 49సంవత్సరాలుగా నిస్సహాయత లో కొట్టుమిట్టడుతున్నామని అన్నారు జనం ఎప్పుడు ఇప్పుడా అని చూస్తున్నారని ఆదిలబాద్ సభ కోసం వెయ్యి కండ్లతో చూస్తున్నారని అన్నారు.. దీపావళి చెడుని ప్రాలద్రోలి మంచిరోజుగా పండుగ చేసుకునే పవిత్ర పండుగ అన్నారు.కేస్లాపూర్ సమావేశంలో పాల్గొని ఉద్యమ వివరాలు తెలియ జేస్తాను అన్నారు 2019 లో ఢిల్లీ రాం లీలా మైదాన్ లో రచ్చకోట మహరాజ్ నన్ను ఆదిలాబాద్ సోయం బాబురావు దాదాకు కనెక్ట్ చేసారు అన్నారు, అప్పటి నుండి నేను కంటికి కునుకు లేకుండా సర్వ వ్యక్తిగత జీవితాన్ని తృణప్రాయం చేసి ఆదివాసీల ఐక్యతే ద్యేయంగా ఆదిసి ధార్మిక పునర్ వ్యవస్తీకరణకు మడమ తిప్పకుండ ప్రయత్నం చేస్తున్నాని అన్నారు

## ఒక్క చదువు మాత్రమే గౌరవాన్ని ఇస్తుంది.

### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 22యువత పట్టుదలతో కష్టపడి చదవడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన లక్ష్మయ్య %ఒ% ఈశ్వరమ్మ ల కొడుకు మోహన్ కుమార్ నీట్ పరీక్ష లో 383 మార్కులతో 6000 స్టేట్ ర్యాంక్ తో జయశంకర్ భూపాలపల్లి లో ఎంబిబిఎస్ సీట్ విద్యార్థిని డా.జిల్లెల చిన్నారెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేశారు.మోహన్ కుమార్ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడ%శీ% చాల గర్వకారణమన్నారు.

పేద కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీట్ సాధించినందుకు చాల సంతోషకరమని కొనియాడారు. తను ఒక మంచి డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకొని వనపర్తి నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.
కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా అధ్యక్షుడు రోహిత్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులుఇర్ఫాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, వాకిటి బాలరాజ్,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, రామ్ సింగ్ నాయక్, మన్యం యాదవ్, అబ్దుల్లా,నందిమల్ల రాము, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం 23 అక్టోబర్2025

## ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ: బాల నరసింహా



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 22వందేళ్లలోదేశ పేదలకు, బాధితులకు ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి శ్వేతా నగర్ కామ్రేడ్కుటికనేని గోపాల్ రావు భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కే శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కామ్రేడ్ బాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ వందేళ్లలో సిపిఐ ఏమిచ్చిందని కొందరు విమర్శ చేస్తుంటారని, పేదలకు బాధితులకు ప్రశ్నించటం పోరాటం న్యాయం పొందటం నేర్పింది సిపిఐ మాత్రమే అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా కష్టజీవులకు అండగా సిపిఐ పోరాడి వారి కనుకూలంగా చట్టాలను తెచ్చిందన్నారు.ఖమ్మంలో డిసెంబర్ 26న సిపిఐ వందేళ్ళ విజయోత్సవ సభ జరగనుంది అన్నారు. దేశ స్వాతంత్ర కోసం, తెలంగాణ విముక్తి కోసం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ప్రజా పోరాటాలతో పేదలకు భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ,ఉపాధి హామీ పథకం, వంటి వాటి ని ఎన్నో సాధించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు కనీస వేతనం వంటి చట్టాలు సాధించిందన్నారు. వందేళ్ళ విజయోత్సవ నేపథ్యంలో సాధించిన విజయాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించేందుకు గద్వాల జోడేఘాట్ బాసర నుంచి ప్రచార జాతాలు బయలుదేరి డిసెంబర్ 26న జరగనున్న విజయోత్సవ సభకు చేరుకుంటాయన్నారు.గద్వాల నుంచి బయలుదేరిన వనపర్తి జిల్లా లో 6 మండలాలు, నారాయణపేట3, మహబూబ్నగర్ 4, గద్వాల్ 2, నాగర్ కర్నూల్ 6 మండలాలలో పర్యటించి ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో సిపిఐ విస్తరణకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రజా పోరాటాల్లో సిపిఐ ప్రత్యేక పాత్రను ప్రజలు గుర్తించారన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు వివరించి ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మంలో మూడు లక్షల మందితో విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం లో నుంచే 80 వేల మంది పాల్గొంటారన్నారు. వనపర్తి జిల్లా నుంచి 300 మంది ఖమ్మం విజయోత్సవ సభలకు హాజరవుతారన్నారు. వందేళ్ళ ఉత్సవ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరై సందేశాలు ఇస్తారన్నారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఖమ్మం లో వందేళ్ళ సభ జరుగుతుందన్నారు. ప్రజల మధ్య మతం పేరుతో ఐక్యతను దెబ్బతీసే ఆర్ఎస్ఎస్ కూడా వందేళ్ల సభను జరుపుకో బోతోందన్నారు. విప్లవ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నక్సలైట్లు దశలవారీగా ప్రభుత్వానికి సరెండర్ అవుతూ ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేసే సిపిఐ వందేళ్ళ ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, రాబర్ట్, మోష, శ్రీహరి, రవీందర్, గోపాల్, గోపాలకృష్ణ, కుతుబ్ కుర్మయ్య, కృష్ణవేణి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఈనాటి అధికారులు శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 22ఎస్ ఆర్ శంకరన్ (ఐఏఎస్ )91 జయంతి ని పురస్కరించుకొని వనపర్తి పట్టణ కేంద్రంలో గ్రీన్ పార్క్ లో ఉన్న ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ శంకరన్ తమిళనాడు రాష్ట్రంలో తంజావూర్ గ్రామంలో జన్మించి విద్య పట్ల శ్రద్ధతో ఉన్నత చదువులు చదివి 22 సంవత్సరాలకే ఐఏఎస్ అధికారి అయ్యారని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం ,నెల్లూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించి ఆ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో వచ్చిన జీతాన్ని కూడా పేద విద్యార్థుల విద్యకై ఖర్చు పెట్టే వారని అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నక్సలైట్ హింస ను అంతం చేయడానికి ఎస్ ఆర్ శంకరన్ నేతృత్వంలో శాంతి చర్చలు జరిపి రాష్ట్రంలో హింస ను అరికట్టారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో %బా=% శంకరన్ గారు ప్రిన్సిపల్ సెక్రెటరీ గా పలు శాఖలకు కార్యదర్శిగా ఉన్న సమయంలో సాంఘిక సంక్షేమం ద్వారా రెసిడెన్షియల్ స్కూల్స్, బిసి ,ఎస్సీ, ఎస్టి,వెల్ఫేర్ ద్వారా ఉచిత విద్యను అందించారని తెలిపారు.పద్మభూషణ్ అత్యున్నత పౌర గౌరవాన్ని కూడా తిరస్కరించిన గొప్ప వ్యక్తి %బా=% శంకరన్ అని అన్నారు.%బా=% శంకరన్ కలెక్టర్ , ప్రిన్సిపల్ సెక్రెటరీ, పలు శాఖల కార్యదర్శిగా ప్రత్యేక కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా విధులు నిర్వహించిన ఒక్క అవినీతి మచ్చ లేకుండా నీతి నిజాయితీతో పనిచేసిన అధికారి కాబట్టి ఈనాటి అధికారులు వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా అధ్యక్షుడు రోహిత్, శంకర్ గౌడ్ ,వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులుఇర్ఫాన్ , మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, వాకిటి బాలరాజ్, కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, ఎంట్ల రవి,రామ్ సింగ్ నాయక్, మన్యం యాదవ్, అబ్దుల్లా,నందిమల్ల రాము, లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార వ్యూహాన్ని రూపొందించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 22 జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత గారు గెలిచి తీరుతారని నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అన్నారు.మాజీ మంత్రివర్యులు నాయకులు,కార్యకర్తలను కలసి దిశా నిర్దేశం చేశారు ప్రభుత్వం అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలు మన వైపు ఉన్నారని విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం...





**క్రీడాల అసోసిషన్స్ లన్ని క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి..**

**అన్ని క్రీడా విభాగాల అధ్యక్ష, కార్యదర్శుల ఏకాభిప్రాయం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, ఈసీ సభ్యులుగా వై. వెంకటరెడ్డిలు ఎంపిక**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. క్రిష్ట పర్**

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ /అక్టోబర్ 21:ఈ నెల 19వ( ఆదివారం) తారీకున వివిధ క్రీడా విభాగాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవ అభిప్రాయంతో ఉమ్మడి ఖమ్మ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి యుగంధర్ రెడ్డి,ఈసీ సభ్యులుగా రెడ్డిలను ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కే క్రిష్టపర్ బాబు ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు. కొత్తగూడెం పద్మశాలి భవన్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య అధ్యక్షతన జనరల్ బాడీ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. క్రిష్టపర్ తెలిపిన వివరాల ప్రకారం..

జనరల్ బాడీ సమావేశంలో క్రీడలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు,ఈ సమావేశంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప ఉపాధ్యక్షులు ఎన్ ఉప్పల్ రెడ్డి, మరియు శ్రీ ప్రేమ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ శివ గణేష్ లు పాల్గొన్నారు అన్నారు. వీరితో పాటుగా,ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడా అసోసియేషన్ లకు చెందిన, జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కబడ్డీ ,హాకీ స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్ వాలీబాల్ , సైక్లింగ్ త్రై క్వాండో, టెన్నిస్, కరాటే, జూడో, టెన్నిస్, అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆర్గనైజేషన్ లో ఉన్న స్టేట్ అఫ్లియేషన్స్ ను, క్రీడా అభివృద్ధికి సంబంధించిన క్రీడాకారుల జాబితాను క్రీడలకు సంబంధించిన అభివృద్ధిని సంబంధిత డాక్యుమెంట్లను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్కు సమర్పించినట్లయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కు సంబంధించిన గుర్తింపు పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ ప్రధాన కార్యదర్శి కె. క్రిష్టపర్ అన్నారు.

# ఉత్త శరీరం తో మాట్లాడకు,అబద్దాలకు అడ్డానల్లాని నవీన్ రావు"నోరు అదుపులో పెట్టుకో...

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 32శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను 18 శాతానికి తగ్గించిందే మీ వెలమదొరలు**

**5శాతం లేని మీ అగ్రకులాలు కేంద్ర 10శాతం ఇడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలుకు చట్టం చేస్తే తెలంగాణలో అమలు చేసింది మీ వెలమ దొరలు కాదా!**

**నీకున్న జ్ఞానం, రాజకీయపరిజ్ఞానం, బీసీ నేతలకు తెలువనిది కాదు.**

**టక్కు టమారా గారడి మాటలు, సంకుచిత, మనస్తత్వం మార్చుకో లేకుంటే కబర్ధార్**

**పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగని బిక్షపతి**



తొలి సమయం డెస్క్ హైదరబాద్ అక్టోబర్ 21: మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు బీసీలను తక్కువ చేస్తూ బీసీ ఉద్యమాన్ని చులకన చేస్తూ పరోక్ష పద్దతిలో మాట్లాడిన మాటలు బీసీ ఉద్యమంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని,మరొక సారి మైకు దొరికింది కదా అనుకోని మూర□ంగా మాట్లాడితే బాగుండదు బుద్ధి చెబుతాం, అని హెచ్చరిక చేస్తూ పేదల రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి నిప్పులు చెరిగారు, బీసీ బంద్ రోజున బీసీలను తన భుజానవేసుకొని,బీసీ రిజర్వేషన్ 42 శాతం ను సపోర్ట్ చేసినట్లు అతను మాట్లాడిన మాటలు సత్యదూరం అన్నారు, అతనికి రాజకీయ పరిజ్ఞానం కన్నా, అగ్రకుల అహంకారం, సంపాదన, స్వార్థప్రయోజనాలు, టక్కు టమారా మాటల గారాడే ఎక్కువ అన్నారు. నెల్లికుదురు మండలం లో బీసీల చైతన్యాన్ని, వెక్కిరించినట్లు,మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ వెలమ దొరల గత 10ఏళ్ల పరిపాలన గురించి, బీసీల పట్ల వాళ్ల కు ఉన్న చిత్తశుద్ధి గురించి బట్టబయలు చేసారు, ఒక్కరో ఇద్దరిని బీసీ బానిసలను వెంటేసుకుని తిరిగినంత మాత్రాన మీరు బీసీ పక్షపాతులు అంటే బీసీ సమాజం మిమ్ములను నమ్మదు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 32 శాతం ఉన్నప్పుడు 18 శాతానికి కుచించిందే వెలమ దొరల ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాలల్లో ఒక్క బీసీ మహిళకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని మీ కేసీఆర్ బీసీ ద్రోహి అన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని నమ్మబలికి తానే ముఖ్యమంత్రిగా కొనసాగి, కుటుంబ పాలన కొనసాగించి, మొత్తం కుటుంబం వేలకోట్లు కూడసుకున్నారని ఆరోపణ చేశారు. ఈ వ్యవహారం బీసీ సమాజానికి తెలువనిది కాదు అని అన్నారు. రాజకీయ చైతన్యం ఉన్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను టిఆర్ఎస్ నుంచి బహిష్కరించడం వెనుక బీసీల పట్ల ఉన్న మీ కపట ప్రేమ తెలంగాణా బీసీ సమాజానికి తెలవదు అనుకొని వెర్రిగా, మొరటుగా, మూర□ంగా, అజ్ఞానంతో మాట్లాడుతున్న నల్లాని నవీన్ రావు ఉపరితలం ముచ్చట్లు మానుకోవాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వెలమ దొరలది చిలుక పలుకుల మాటల దుకాణం మాత్రమే అన్నారు త్యాగాలు చావులు ఆత్మ భలిదానాలు మొత్తం బహుజనులయే అనే చారిత్రక సత్యం ప్రపంచానికి తెలుసు అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన జరిగాక పదేళ్ల వెలమ దొరల పరిపాలనలో తెలంగాణ సంక్షేమము, నీళ్ల నిధుల కన్నా వ్యూహాత్మక,దోపిడీకి తెర తీసి తెలంగాణ సంపదనంతా లక్షలాది కోట్లు వెనకేసుకొని, నీచ నికృష్ట, హీన చరిత్రతో పాపాలను మూట కట్టుకున్న పాపం మీ వెలమ దొరలది అన్నారు.అసలు ఊరుకొక్కడు ఉండే వెలమలకు తెలంగాణం సాధనాంశాన్ని రాజకియవ్యాపారంగా మార్చుకున్న వాస్తవం ప్రపంచ చరిత్ర లో చిరస్థాయి గా మిగలిందని ఎద్దేవా చేసారు

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



సుజాతనగర తొలి సమయం అక్టోబర్ 22ఈరోజు సుజాతనగర్ మండలం దేగల మడుగు కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవనీయులు కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమానికి హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఈ సందర్భంగా వీరబాబు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పనిచేస్తున్నారని. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు ఇది రైతు ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు పక్షపాతని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సితారాములు సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు సిపిఐ జిల్లా సెక్రెటరీ ఎస్కే షాబీర్ పాష మార్కెట్ కమిటీ అధికారులు సిసిఐ అధికారులు వివిధ పార్టీ నాయకులు పాత్రికేయ మిత్రులు రైతులు పాల్గొన్నారు

## తొలి సమయం ఎఫెక్ట్

**ఆదమరిస్తే అంతే సంగతి**

**ప్రమాదకరంగా కృంగిపోయిన మూలములుపు రోడ్డు కథనానికి స్పందించిన అధికారులు**


తొలి సమయం
దిన పత్రిక
ePaper.tholisamayam.in
Tholisamayam.in
22 Oct 2025 - Page 5

ఆదమరిస్తే అంతే సంగతి

ప్రమాదకరంగా కృంగిపోయిన మూలములుపు రోడ్డు

సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్:21భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం నుండి సీతంపేట బంజార వైపు వెళ్లే రహదారి ఎద్దుల వాగు బ్రిడ్జి ప్రాంతంలో మూల మలుపు తిరిగే రోడ్డు కృంగి గుంతలు పడి వాహనదారులకు బాటసారులకు ప్రమాదకరంగా మారింది చీకటి పడితే ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సిన పరిస్థితి కనీసం అధికారులు సూచనల బోర్డులు గాని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గాని చెయ్యకపోవడంతో వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ

సమస్యను వెంటనే గుర్తించి మూల మలుపు రోడ్డు మరమ్మత్తులు చేపడతారని ప్రజలు ఎదురుచూస్తున్నారు



సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్:22భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం నుండి సీతంపేట బంజార వైపు వెళ్లే రహదారి ఎద్దుల వాగు బ్రిడ్జి ప్రాంతంలో మూల మలుపు తిరిగే రోడ్డు కృంగి గుంతలు పడి వాహనదారులకు బాటసారులకు ప్రమాదకరంగా మారిందని నిన్న తొలి సమయం దినపత్రికలో ప్రచురితమైన ఆదమరిస్తే అంతే సంగతి కథనానికి స్పందించిన అధికారులు తక్షణమే పనులు ప్రారంభించారు జెసిబి తో కృంగిపోయిన గుంట దగ్గర త్రవ్వి నూతన బుంగలు వేసి రోడ్డును మరమ్మత్తులు చేశారు దీనితో నిత్యం ఆ రహదారి గుండా ప్రయాణించే ఆ పరిసర ప్రాంత ప్రజలకు ప్రమాదం తప్పిందని హర్షం వ్యక్తం చేశారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101